



# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలును వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు - హుస్సేన్ ఖాన్, ఎడిటర్

Sat, 20-01-2024

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 216, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## విద్యారంగంలో ఏపీ టాప్



**రాజధాని వార్తలు, అమరావతి:** ఏపీలో జగన్ ప్రభుత్వం తొలి నుంచి విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి సీఎం జగన్ అమలు చేస్తున్న సంస్కరణలు చక్కని ఫలితాలిస్తున్నాయి. తాజాగా ప్రధాని ఎకనమిక్ అడ్వయిజరీ కౌన్సిల్ విడుదల చేసిన స్టేట్ ఆఫ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ఇన్ ఇండియా నివేదిక దీన్ని నిరూపించింది. కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ బిబేక్ దేబ్రాయ్ ఈ మేరకు నివేదికలు విడుదల చేసిన నివేదికలో ఏపీకి గుర్తింపు దక్కింది. ఫౌండేషన్ 'విద్య అందుబాటు' అనే అంశంలో ఏపీ 38.50 స్కోరుతో దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. రాష్ట్రంలో అక్షరాస్యత, ఇతర అంశాల్లో అగ్రస్థానంలో ఉన్న కేరళ ఈ విషయంలో మాత్రం ఏపీకన్నా తక్కువగా 36.55 స్కోరు సాధించింది.

ఇదే అంశాన్ని ప్రధాని ఎకనమిక్ అడ్వయిజరీ కౌన్సిల్ తన నివేదికలో ప్రస్తావిస్తూ చిన్న రాష్ట్రాల్లో కేరళ అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నప్పటికీ విద్య అందుబాటు అంశానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర రాష్ట్రాలు నేర్చుకోవచ్చు అని పేర్కొంది. దీంతోపాటు కేంద్రం నిర్దేశించిన ఐదు అంశాల్లో జాతీయ సగటు స్కోరు 28.05గా ఉంటే సగానికి పైగా రాష్ట్రాలు అంతకన్నా చాలా వెనుకబడి ఉన్నాయని నివేదిక పేర్కొంది. 'విద్య అందుబాటు'లో రాజస్థాన్ 25.67, గుజరాత్ 22.28, బీహార్ 18.23 స్కోరు మాత్రమే సాధించాయి. ఈ నివేదిక.. పిల్లల పూర్వ ప్రాథమిక విద్య, పునాది స్థాయి అక్షరాస్యత అంశాలను విశ్లేషించింది.

rajadhanivartalu.com

## పేద ప్రజల అభివృద్ధితోనే దేశ పురోభివృద్ధి...

**రాజధాని వార్తలు, అమరావతి:** పేద ప్రజల అభివృద్ధితోనే దేశ పురోభివృద్ధి సాధిస్తుందని వారికి కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడానికే వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నామని, 2047 సంవత్సరానికి దేశాన్ని వికసిత భారత దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీపాద యశోనాయక్ పేర్కొన్నారు. మంగళవారం గుడివాడ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో వికసితభారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జిల్లా పంచాయతీ అధికారి కార్యక్రమం నోడల్ అధికారి నాగేశ్వర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత కేంద్ర మంత్రివర్యులు ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ, తపాలా, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమ స్వమిత్వ, ఉజ్వల యోజన పై భారత వాలంటీర్ నమోదు ప్రదర్శనశాలలు సందర్శించారు. అనంతరం వందేమాతరం గీతాలాపన, జ్యోతి ప్రజ్వలన గావించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రగతి పేద ప్రజల అభ్యున్నతి ద్వారానే సాధ్యపడుతుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు గ్రామాల్లో పేద ప్రజలు అందరికీ తెలియజేసి వాటి లబ్ధి పొందేలా చేయడానికి భారత్ సంకల్ప యాత్రను ప్రభుత్వం చేపట్టిందన్నారు. పేదవారికి తినడానికి తిండి, కట్టుకోవడానికి గుడ్డ అందించడానికి గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం మన దేశం ఆర్థిక అభివృద్ధిలో 5 వ స్థానంలో ఉందని రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జలజీవన్ మిషన్లో సర్పంచు నూరు శాతం ఫలితాలు సాధించి పథకాన్ని పూర్తిచేసిన విధంగానే దేశాన్ని కూడా క్రాంతిపథంలో నిలబెట్టేందుకు అందరూ ముందుకు రావాలన్నారు.

వంటింటి పొగ నుంచి మహిళలకు విముక్తి కలిగించాలని ఉద్దేశంతో 10 కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు

మహిళల గౌరవానికి రక్షణ కల్పించేందుకు దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లను నిర్మించామన్నారు. ప్రధానమంత్రి మహిళా వందనం పథకం కింద ప్రసూతి సెలవులు 26 వారాలకు పెంచడం జరిగిందన్నారు. జనాభాలో 50% పైగా మహిళలు ఉన్న దృష్ట్యా మహిళల పురోగతి ద్వారా దేశ పురోగతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు వారికే కేటాయించామన్నారు. విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ కొత్తగా 19 విశ్వవిద్యాలయాలు 7 ట్రిపుల్ ఐటీలు నిర్మాణం మొదలైందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కోసం అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు

సంకల్ప యాత్ర జిల్లా ప్రభారి(ఇంచార్జ్) కేంద్ర ఐఏఎస్ అధికారి ఎం రామచంద్రుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం మేరకు 2047 సంవత్సరం నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా తయారు కావడానికి అందరూ సంకల్పంతో ముందడుగు వేయాలన్నారు

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న అనేక పథకాలను ప్రజలందరికీ తెలియజేయాలన్నదే సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు.

అంతేకాకుండా గ్రామాల్లో గాని పట్టణాల్లో గాని కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంకా ఎవరికైనా పొందకుంటే వారికి లబ్ధి చేకూరేలా చేయాలన్నదే ప్రధాన ఉద్దేశం అన్నారు

ఇందుకోసం ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు అవి వారు పొందేలా చేయడం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తెలియజేయడం జరుగుతుందన్నారు. గుడివాడ ఆర్డీఓ పద్మావతి స్వాగతోపన్యాసం చేస్తూ జిల్లాలో 491 గ్రామపంచాయతీలకు గాను 358 గ్రామపంచాయతీలలో వికసిత భారత సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. జనవరి 26వ తేదీ లోగా మిగిలిన 133 గ్రామపంచాయతీలో యాత్రను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన కేంద్ర ప్రభుత్వ 17 ప్రతిష్టాత్మక పథకాల కింద లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు

అంతకు మునుపు చిన్నారి ద్విగ్నిష దశావతారం కూచిపూడి నృత్యం, కౌతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్తినులు ప్రదర్శించిన కోలాటం నృత్యం ఆహుతులను ఎంతగానో అలరించాయి. గుడ్లవల్లేరు ఏఎన్ఎం వి ఆర్ ఎస్సార్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినులు భూతాపాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షించాలని తెలియజేసే భూమాత ప్రదర్శన అందరిని ఆలోచింపజేసింది. జల జీవన్ మిషన్లో నూరు శాతం ఫలితాలు సాధించి ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసిన గుడ్లవల్లేరు సర్పంచ్ వర్ణాల లక్ష్మణరావు, యోగా శిక్షకులు సుధారాణి, రోప్ స్కిప్పింగ్ జాతీయ క్రీడల్లో ప్రతిభ చూపిన ఉమామహేశ్వరులను మంత్రి ఘనంగా సత్కరించారు. పి ఎం ఏ వై, పి ఎం పోషణ అభియాన్, పిఎం కిసాన్, జలజీవన్ మిషన్ పథకాల కింద లబ్ధి పొందిన నక్క రహిమునిస సిహెచ్ యామిని సొంటి వీర వెంకటేశ్వరరావు అప్పినీడు రామాంజనేయులు తమకు ఆ పథకాలు ఏ విధంగా ఉపయోగపడ్డాయో వివరించారు

ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. గీత బాయి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. సతీష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి డి ఎల్ డి వో లు సుబ్బారావు నాంచారావు ఎంపీపీ శ్రీనివాసరావు ఎంపీటీసీ పూర్ణ కవిత శీలం రాధాకృష్ణ వేణి పలువురు ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

- రెండు, మూడు రోజుల్లో బడ్జెట్ విడుదలకు చర్యలు
- భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచన
- త్వరితగతిన జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు
- ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ
- సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి



**రాజధాని వార్తలు, అమరావతి:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణకు అవసరమైన బడ్జెట్ రెండు, మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్లు సీసీఎల్ఏ అధికారులు వెల్లడించారని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ. తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని సూచించినట్లు వివరించారు. జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలను అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ. రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్, 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535 జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో గడువు తేదీ 6 జనవరి, 2024 నాటికి జర్నలిస్టుల నుండి 10,017 దరఖాస్తులు అందాయని తెలిపారు. జీవోలోని నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి 7,651 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు.

అసంపూర్తిగా ఉన్న 766 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు వారికి మరో అవకాశం కల్పించామని కమిషనర్ తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందని వెల్లడించారు. వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. గడువు తేదీ ముగుస్తున్న నేపథ్యంలో జనవరి 5 ,6 తేదీల్లోనే దాదాపు 1,626 మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోగా, 1600 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ప్రాథమిక ధృవీకరణ కోసం పెండింగ్ లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సంక్రాంతికోసం మరో ఐదు రైళ్లు



సంక్రాంతికి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఇప్పటికే 32 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీటికి అదనంగా మరో ఐదు రైళ్లను ప్రకటించారు. సికింద్రాబాద్-తిరుపతి, సికింద్రాబాద్-కాకినాడ, కాకినాడ-తిరుపతి మధ్య ఈనెల 10, 11, 12, 13 తేదీల్లో ప్రయాణిస్తాయి. జనవరి 10న నెంబర్ 07065 సికింద్రాబాద్-తిరుపతి మధ్య ఉంటుంది. జనవరి 11న నెంబర్ 07066 సికింద్రాబాద్-కాకినాడ టౌన్ మధ్య ఉంటుంది. జనవరి 12న నెంబర్ 07250 సికింద్రాబాద్-కాకినాడ టౌన్ మధ్య ఉంటుంది. జనవరి 12న నెంబర్ 07067 కాకినాడ టౌన్-సికింద్రాబాద్ మధ్య ఉంటుంది. జనవరి 13న నెంబర్ 07249 కాకినాడ టౌన్-తిరుపతి మధ్య ఉంటుంది.

ఈ రైళ్లకు సంబంధించి టికెట్లు, టైమింగ్స్ వివరాలన్నీ %×=జుజ% సైట్‌లో లభిస్తాయి. అయితే ఈ ప్రత్యేక రైళ్లు ఎక్కాలంటే చాలా తలనొప్పిగా ఉంటోందని ప్రయాణికులు అంటున్నారు. స్పెషల్ ట్రైన్స్ పేరుతో ప్రతిరోజు నడిచే మెయిల్, ఎక్స్ ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లకన్నా చాలా ఎక్కువగా ఛార్జీలు వసూలు చేస్తున్నారని, అంతేకాకుండా ఈ రైళ్లు ప్రయాణం చేస్తున్న సమయంలో క్రాసింగ్ పేరుతో పక్కన పడేస్తున్నారని, ఇతర రైళ్లన్నీ వెళ్లిపోయిన తర్వాత వీటిని పంపిస్తున్నారని, అదనపు ఛార్జీలు వసూలుచేస్తూ ఇతర రైళ్లకన్నా ఎంతో సౌకర్యవంతంగా, ఎంతో తొందరగా గమ్యస్థానం చేరాలని, కానీ అందుకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈసారి అటువంటిదేమీ జరగదని, సమయం ప్రకారమే నడిపిస్తామని అధికారులు చెబుతున్నారు.

# అన్ని వర్గాల అభిప్రాయాలను క్రోడీకరిస్తూ భూహక్కు చట్టాన్ని పటిష్ట పరుస్తాం

- ప్రజలు, న్యాయవాదుల సంఘాలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదు
- న్యాయవాదులు తమ నిరసనా కార్యక్రమాలను విరమించి విధులకు హాజరవ్వాలని విజ్ఞప్తి
- భూ యాజమాన్య హక్కులకు పటిష్టమైన భరోసా కల్పించేందుకే ఈ చట్టాన్ని రూపొందించాం
- సమగ్ర భూ సర్వే ద్వారా అన్నిరెవిన్యూ రికార్డులు అప్డేషన్ తదుపరే ఈ చట్టాన్ని అమలుపరుస్తాం
- శాటిలైట్ నిరంతరం అనుసంధానంతో అత్యుత్తమ సాంకేతిక విధానంలో ఈ సమగ్ర సర్వే అమలు
- ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శంగా తీసుకుని ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాలు ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాయి
- ఇప్పటికే 175 దేశాల్లో నిశ్చయాత్మక యాజమాన్య హక్కు విధానాన్ని అమలు పరుస్తున్నాయి రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు

అమరావతి: రాష్ట్రంలో రూపొందించిన భూ హక్కు చట్టానికి అన్ని వర్గాల అభిప్రాయాలను క్రోడీకరిస్తూ మరింత పటిష్టగా రూపొందిస్తామని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు పేర్కొన్నారు. రెవిన్యూ రికార్డుల అప్డేషన్ తదుపరే ఈ చట్టం రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందని, ఈ చట్టం విషయంలో ప్రజలు, న్యాయవాదుల సంఘాలు ఏమాత్రము ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. న్యాయవాదులు తమ నిరసనా కార్యక్రమాలను విరమించి తమ విధులకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భూ హక్కు చట్టం రూపొందించేందుకు ముందు దేశంలో జరిగిన సంఘటనలు, వాటి పూర్వాపరాలను వివరించారు.

దేశంలో భూ హక్కులకు భరోసా కల్పించాలనే ప్రయత్నం 1989 లో మొట్ట మొదటిసారిగా ప్రారంభం అయిందన్నారు. దేశంలో భూమి రికార్డులను అధ్యయనం చేసి ఎలాంటి రికార్డుల వ్యవస్థ ఉండాలో నివేదిక అందజేయాలని అప్పటి ప్లానింగ్ కమిషన్ ప్రొఫెసర్ డి.సి.వాద్యా ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ను కేంద్రం నియమించిందన్నారు. ఈ కమిషన్ దేశ మంతా పర్యటించి భూ రికార్డులను అధ్యయనం చేసి 1990 లో ఒక ప్రాథమిక నివేదికను కేంద్రానికి అందజేసిందన్నారు. దేశంలో ఇప్పుడున్న రికార్డుల వ్యవస్థ స్థానంలో భూమి హక్కులకు ప్రభుత్వం పూర్తి భరోసా ఇచ్చే టైటిల్ గ్యారంటీ వ్యవస్థ ప్రవేశపెట్టాలని ఆ ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసిందన్నారు. రెవిన్యూ రికార్డుకి గ్యారంటీ లేక పోవడం వల్లే దేశంలో భూవివాదాలు పెరుగుతున్నాయని, గ్యారంటీ ఇస్తే భూ వివాదాలు తగ్గడమే కాకుండా దేశంలో పెట్టుబడులు పెరిగి ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆ నివేదిలో స్పష్టం చేయడం జరిగిందన్నారు.

అదే విధంగా దేశంలోని సివిల్ కోర్టుల్లో పెండింగ్



లో ఉన్న కేసుల్లో 66 శాతం కేసులు భూ వివాదాలకు సంబందించినవే అని, అందులోకూడా 93 శాతం కేసులు లక్షలోపు ఆదాయం ఉన్న వ్యక్తులకు సంబంధించినవే అని తెలిపారు. ఇందు కోసం వారు ఏటా రూ.27 వేల కోట్లను వెచ్చిస్తున్నట్లు ఒక అధ్యయనంలో తేలిందన్నారు. %బీజ=దీ% రికార్డుల ప్రకారం 14 శాతం హత్యలు, 60 శాతం నేరాలు భూ వివాదాల వల్లే జరుగుచున్నాయని మంత్రి తెలిపారు.

ఈ నేపథ్యంలో NILRMP పథకం Digital India Land Records Modernization Programme లో భాగంగా 2024 నాటికి దేశవ్యాప్తంగా టైటిల్ గ్యారంటీ వ్యవస్థ తేవడమే లక్ష్యంగా పనిచేయాలని కేంద్రం నిర్ధేశించిందన్నారు. అందుకై 2019 లో ముసాయిదా చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఆ ముసాయిదా చట్టం ప్రకారం టైటిల్ గ్యారెంటీ చట్టం ఏ విధంగా రూపొందించాలో తెలియజేస్తూ 2019 లోనే నీతి ఆయోగ్ అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను కమ్యునికేట్ చేయడం జరిగిందన్నారు.

నీతి ఆయోగ్ మార్గదర్శకాల ప్రకారం మన రాష్ట్ర ప్రజల విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని దేశంలోనే ప్రప్రథమంగా పటిష్టమైన భూ హక్కు చట్టాన్ని రూపొందించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. భూ యాజమాన్య హక్కులకు పటిష్టమైన భరోసా కల్పించేందుకే ఈ చట్టం రాష్ట్రంలో రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రూపొందించిన ఈ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని ఆదర్శంగా తీసుకుని ఇప్పటికే గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లాంటి ఎనిమిది పెద్ద రాష్ట్రాలు ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాయన్నారు. ఇప్పటికే 175 దేశాల్లో నిశ్చయాత్మక యాజమాన్య హక్కు విధానాన్ని అమలు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ చట్టం అమల్లో భాగంగా ఇప్పటికే జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం ద్వారా భూముల సమగ్ర సర్వే, భూ రికార్డుల అప్డేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. శాటిలైట్ నిరంతరం అనుసంధానంతో అత్యుత్తమ సాంకేతిక విధానాన్ని ఈ సమగ్ర సర్వే కార్యక్రమం అమలుకు జోడించడమైందన్నారు. దశలవారీగా మొత్తం 17 వేల గ్రామాల్లో ఈ సమగ్ర సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నదని, వాటిలో ఇప్పటి వరకూ 4 వేల గ్రామాల్లో సమగ్ర సర్వే కార్యక్రమం పూర్తయిందన్నారు. మిగిలిన 13 వేల గ్రామాల్లో కూడా ఈ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసి రెవిన్యూ రికార్డుల అప్డేషన్ ను త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సమగ్ర సర్వే విధానాన్ని దేశంలోని పలు రాష్ట్రాలు కూడా అనుసరించేందుకు చర్యలు చేపట్టాయన్నారు.

ఈ సమగ్ర సర్వే ద్వారా వివాదాలకు ఆస్కారం లేని రెవిన్యూ రికార్డుల అప్డేషన్ జరుగుచున్నదన్నారు. ఈ రెవిన్యూ రికార్డుల అప్డేషన్ తదుపరే రాష్ట్రంలో భూ హక్కు చట్టాన్ని దశల వారీగా అమలుకు నోటిపై చేయడం జరుగుతుందన్నారు. అయితే ఇప్పటి వరకూ ఈ చట్టానికి నియమ నిబంధనలనే రూపొందించలేదని, ఫలితంగా వచ్చే ఆరుఏడు మాసాల్లో ఈ చట్టం అమలుకు అవకాశాలు లేవన్నారు. అయితే ఈ భూ హక్కు చట్టంపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పలు రిట్లు ఫైల్ అవ్వడమే కాకుండా పలువురు పౌరులు, స్టేక్ హొల్డర్లు, న్యాయ వాద సంఘాలు కూడా ఆందోళన చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం జారీ చేసే ఆదేశాలను మరియు వీరందరి అభిప్రాయాలను, సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకుని పటిష్టమైన భూ హక్కు చట్టం అమలుకు నియమ నిబంధనలు రూపొందిస్తుని ఆయన తెలిపారు. ఎవరికీ ఎటు వంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఈ చట్టం రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాబట్టి ప్రజలు, స్టేక్ హొల్డర్లు, న్యాయవాద సంఘాలు ఏమాత్రము ఆందోళన చెందాల్సిన పనిలేదని, అన్ని వర్గాల ఆమోదంతోనే ఈ భూ హక్కు చట్టం రాష్ట్రంలో అమలు పర్చడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. న్యాయవాద సంఘాల ప్రతినిధులు వారి నిరసనను విరమించి వెంటనే విధులకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ సిసిఎల్ఏ ఇంతియాజ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలు సదస్సు...

- జనవరి 31న పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఎమ్మెల్సీలు సదస్సు
- రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు
- శాసనమండలిలో ఎమ్మెల్సీలు పాటించవలసిన విధి, విధానాలపై భీమవరంలో ఎమ్మెల్సీల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తెలిపారు.





**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా): శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ శాసనమండలి యొక్క విధి, విధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహణకు భీమవరం బివి రాజు కాలేజ్ (విష్ణు కాలేజ్) ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల క్రిందట ఇటువంటి సదస్సును నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించడానికి ఆలోచన చేయడం జరిగిందన్నారు. సదస్సు నిర్వహణ ప్రాంతంలో బందోబస్తు, పట్టణంలో పారిశుద్ద్యం నిర్వహణ, అతిథులకు ఆహ్వానం, అతిథి మర్యాదలు, స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, దేవాలయంలలో దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె రామాచార్యులు, జాయింట్ సెక్రెటరీ విజయ రాజు, సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, విశ్వనాథ్, పశ్చిమగోదావరి డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో కె .శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల పాల్గొన్నారు.






## కరీముల్లా కవిత్వం

## దీపం రెక్క



ఓరిమి, ఓటమి
ఒక్కటి కాదు
కాలాన్ని నిందించకు
కువకువలాపిందని
పాలపిట్టను పరిహసించకు
అవసరాలు, అనివార్యాలను
మించిన గొప్ప అనుభవముందా?

అందరిముందూ, అన్నిసార్లూ
అన్నీ విప్పి చూపలేం
గుండె గర్భంలో
బుల్లి ఫిరంగిని పెంచుకుంటూ
కిటికీ మూయడం ఒక వ్యూహమే
ష్... గప్చుప్
వెన్నెల రాత్రుల పంచనామా
ఇప్పుడే మొదలయ్యింది
మరిన్ని నెలవంకల్ని కనే తీరాలి
నిజానికి పురుటి నొప్పులు
అందరికీ ఉంటాయి
మనుషుల్ని కొందరే కంటారు
విశ్వం చీకటిని చీల్చుకుంటూ
లంగరు వేయని నావలా
కిరణం ప్రయాణిస్తుంది
వీరుడికి వెనకడుగు వుంటుందా?
పిచ్చివాడా!

భయం, చావు వేర్వేరు కావు
పులుల గుంపులో చిక్కిన జింకలు
శవాల్లానే నటిస్తాయి
వీలు చూసి కొమ్ములూ విసుర్తాయి
పులి గాయపడిందో లేదో చెప్పు
పిండికొద్దీ రొట్టె
కసి కొద్దీ కవిత్వం
అలారం మోగుతోంది
నిస్పృహల దుప్పటి తీసి చూడు
ఉదయం జాడ లేదని
మళ్ళీ కునుకు తీయకు
మిణుకు మిణుకు మంటున్న
దీపం రెక్కలవిగో!
ఎవరి కోసమో
ఎదురు చూస్తున్నట్టున్నావ్
నీ వెంటే ప్రపంచం
ఇక పద..!


2bhk Apartments, attractive price in Mangalagiri area Call 9440662699


## నేటి నుండి ఏపీలో ఎన్నికల కమిషన్ పర్యటన

**రాజధాని వార్తలు,** అమరావతి: నేటి నుంచి ఏపీలో సీఈసీ బృందం మూడు రోజుల పాటు పర్యటించనుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ రాత్రికి విజయవాడలో బస చేయనున్నారు. 9న రాజకీయ పార్టీలతో సీఈసీ బృందం సమావేశం కానుంది. అనంతరం ఓటర్ల జాబితాలో తప్పిదాలు, ఫిర్యాదులపై సీఈసీ సమీక్ష చేయనుంది. 10న ఎన్నికల సన్నద్ధతపై ఏపీ సీఈఓ ముఖేష్ కుమార్ మీనా ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఏపీలో ఓట్ల గల్లంతు, జాబితాలో అవకతవకలపై సీఇసీకి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫిర్యాదు చేయనున్నారు.


rajadhanivartalu.com

BUY / SELL CAPITAL AMARAVATI PLOTS 9440662699



# రాతియుగం కావాలా..స్వర్ణయుగం కావాలా !?

- రాతియుగం కావాలా..స్వర్ణయుగం కావాలా?
- బస్మాసురుడు లాంటి జగన్ వచ్చాకే ప్రజలకు కష్టాలు
- జగన్ కు తెలిసింది రద్దులు, గుద్దులు..నొక్కుడు, బొక్కుడే
- సొంత చెల్లికి ఆస్తివ్వని జగన్..మాపై ఆరోపణలు చేస్తున్నాడు
- ఇరిగేషన్ ను నిర్వీర్యం చేసిన సీమ ద్రోహి జగన్
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను సస్యశ్యామలం చేస్తా
- ఆళ్లగడ్డ రా..కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు




ఆళ్లగడ్డ : జగన్ తీసుకొచ్చిన రాతియుగం కావాలో..టీడీపీతో స్వర్ణయుగం కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. టీడీపీ – జనసేన ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డలో మంగళవారం నిర్వహించిన రా..కదలిరా సభలో చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. "శ్రీశైలం మల్లన్న కొలువైన జిల్లా ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వారి గుండెలో రైల్లు పరుగెత్తించిన ఉయ్యలవాడ నరసింహారెడ్డి, ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ నరసింహారావు వంటి మహనీయులు పుట్టిన గడ్డ ఇది. ఎన్టీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది జనవరి 9నే..తెలుగు జాతికి దశ దిశ నిర్దేశించిన ఈ రోజు పండుగ రోజు. ఈ సభకు వచ్చిన జనసునామీని చూసి తాడేపల్లి పిల్లి వణికిపోతోంది. వచ్చే ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ లో 7 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం. వైసీపీ 5 ఏళ్ల పాలన పేదలకు శాపంగా మారింది. పేద వారు నిరుపేదలుగా యువత నిరుద్యోగులు మిగిలిపోయారు. నాకు అధికారం కొత్త కాదు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశా. 47 ఏళ్ల నుంచి ఎమ్మెల్యేగా ఉన్నా. నా తపనంతా తెలుగుజాతి అభివృద్ధి కోసమే. రాక్షసులకు అధికారం ఇవ్వటం వల్లే నేడు రాష్ట్రానికి ఈ పరిస్థితి. తనకు వరమిచ్చిన వారినే నాశనం చేయాలనుకున్న భష్మాసురుడు చందంగా జగన్ రెడ్డి తయారయ్యాడు. ముద్దులు పెట్టి మీ నెత్తిమీద చెయ్యి పెడితే మురిసిపోయి ఓట్లేశారు. నేడు కష్టాలు పడుతున్నారు. ఈ సైకో రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశాడు. రద్దులు, గుద్దులు, నొక్కుడు, బొక్కుడు, కూల్చివేతలు, దాడులు, అక్రమ కేసులు తప్ప జగన్ కి ఏమీ తెలియవు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనకు శ్రీకారం చుట్టాడు. ఒక్కసారి కదా అని కరెంట్ వైర్ పట్టుకుంటే షాక్ కొడుతుందని నాడే చెప్పాను..నా మాట మీరు వినలేదు. అందరికీ కష్టాలు వచ్చాయి, ఈ ప్రభుత్వంలో అందరూ బాధితులే.

**టీడీపీ హయాంలోనే కర్నూలు జిల్లా అభివృద్ధి**

కర్నూలు జిల్లాలో టీడీపీ హయాంలో రూ. 365 కోట్లతో జైన్ ఇరిగేషన్ కి శ్రీకారం చుట్టాం. అది వస్తే మొక్కల పెంపకం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి వచ్చేవి. దాన్ని నిర్వీర్యం చేవారు. నందికొట్కూరులో రూ. 650 కోట్లతో మెగా సీడ్ పార్క్ ఏర్పాటు కృషి చేశాం...అది వచ్చి ఉంటే ప్రపంచం మొత్తానికి విత్తన సరఫరా కేంద్రంగా నంద్యాల ఉండేది. దాన్నీ నాశనం చేశారు. ఎమ్మిగనూరులో టెక్స్ టైల్ పార్క్ కి శంకుస్థాపన చేస్తే దాన్ని నిలిపేశారు. ఓర్వకల్లులో 15 నెలల్లోనే ఎయిర్ పోర్ట్ నిర్మించిన ఘనత టీడీపీది. ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ఏర్పాటు చేశాం, నేను ఉంటే కర్నూలు జిల్లా పారిశ్రామిక హబ్ గా తయారయ్యేది. 6 వేల మెగా వాట్లతో సాలార్ పార్క్ ఏర్పాటు చేశాం. నేను విజన్ తో ముందుకెళ్తా...జగన్ రెడ్డి పాయిజన్ గా మారి రాష్ట్రాన్ని నాశనం చేశారు. రతనాల సీమను జగన్ రెడ్డి రాళ్ల సీమగా మార్చారు.

**సీమ కోసం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టాడా.?**

రాయలసీమకు న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. కృష్ణా మిగులు జలాలు రాయలసీమకు తెలుగు గంగ ద్వారా ఇచ్చారు. రాయలసీమలో నీళ్లుంటే హార్టికల్చర్ హబ్ గా తయారవుంది. మన పిల్లలకు ప్రపంచాన్ని జయించే సత్తా ఉంది. పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో రోడ్లు సరిగా ఉండేవి కాదు. నేడు నేషనల్ హైవే వచ్చింది, కర్నూలులో ఎయిర్ పోర్ కట్టాం, కడప ఎయిర్ పోర్ట్ రన్ వే పెంచాం. తిరుపతిని ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ చేశాం. ముచ్చుమర్రి, సిద్దాపురం, పులకుర్తి, గోరకల్లు, పులికనుమ, అవుకు టన్నెల్ పూర్తి చేశాం. అలగనూరు ప్రాజెక్టు రిపేర్ కి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. టీడీపీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో అలగనూరు ప్రాజెక్టుకు రిపేర్ చేస్తాం. జగన్ రెడ్డి రాయలసీమ కోసం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టాడా? టీడీపీ 5 ఏళ్ల పాలనలో రాయలసీమలో ఇరిగేషన్ కోసం రూ.12,454 కోట్లు ఖర్చు చేస్తే దానిలో కనీసం 25 శాతం కూడా ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదు. ఇలాంటి వ్యక్తి రాయసీమను ఉద్దరిస్తాడా?

**భూ రికార్డులు తారుమారుతో అమ్ముకునే ప్రయత్నం**

జగన్ రాయలసీమ ద్రోహి. ముఖ్యమంత్రి అయిన మెదటి రోజునే ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పైనలైజ్ చేశాం. పట్టిసీమ ద్వారా శ్రీశైలానికి 120 టీఎంసీలు గోదావరి నీళ్లు తెచ్చాం. గోదావరి నీళ్లు నాగార్జున సాగర్ రైట్ మెయిన్ కెనాల్ కి తీసుకొచ్చి రాయలసీకు 350 టీఎంసీంల నీళ్లు ఇవ్వాలన్నది నా కళ. అది వచ్చి ఉంటే కరువు ఉండేది కాదు. నల్లమలలో ఒక టన్నెల్ ఏర్పాటు చేసి గోదావరి నీళ్లు నేరుగా నాగార్జున సాగర్ ద్వారా బనకచర్లకు తీసుకురావలన్నది నా ఆలోచన. ఆ నీళ్లు అక్కడ నుంచి హంద్రీ నీవా, తెలుగంగ, ఎస్ఆర్బీసీ, కేసీ కెనాల్ ద్వారా రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. కానీ ఆ ఆలోచన ఈ ముఖ్యమంత్రికి ఉందా? రాయలసీమలో 10 లక్షల ఎకరాలకు 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. జగన్ రెడ్డి ఒక్క ఎకరాకైనా డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చారా? నేడు సీమలో 4 లక్షల ఎకరాలు హార్టికల్చర్ తగ్గిపోయింది. మీ తాతలు, తండ్రులు ఇచ్చిన భూమిపై ముఖ్యమంత్రి బొమ్మ ఏంటి? ఆయనేమైనా మీ తాత తరుపు బందువా? మీ భూముల రికార్డులు తారుమారు చేసి అమ్ముకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. టైటిల్ యాక్ట్ అమలైతే అనేక ఇబ్బందులు వస్తాయి.

**ప్రభుత్వ వేధింపులతో పారిపోయిన పరిశ్రమలు**

జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తితో పరిశ్రమలు పెట్టుబడులు తరిమేశారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఇచ్చారా? మెగా డీఎస్సీ అన్నారు.. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా? మళ్లీ జాబు రావాలంటే బాబు రావాలి. ఈ ప్రభుత్వ వేధింపులతో అమరాజా, జాకీ కంపెనీలు పారిపోయాయి. కియా పరిశ్రమ తెచ్చి వేల మంది యువతకు ఉపాధి కల్పించాం. కార్బన్, డిక్సన్, అపోలో టైర్స్ వంటి అనేక కంపెనీలు తెచ్చా. నేడు ఒక్క పరిశ్రమైనా తెచ్చారా? తిరుపతిని ఆటోమొబైల్ హబ్ చేయాలని అనేక కంపెనీలు తెచ్చా. నేను గెలిచి ఉంటే స్టీల్ ప్యాక్టరీ పూర్తి అయ్యేది. జగన్ రెడ్డి స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసి గాలికొదిలారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక స్టీల్ ప్లాంట్ పూర్తి చేస్తాం. తిరుపతిలో ఐఐటీ, ఐసీఆర్, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, త్రిపుల్ ఐటి ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదే. దేశంలోనే ఏపీ 24 శాతం నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతోంది. ఎఫ్.డీ.ఐలలో వెనుకబడి ఉన్నాం. యువత భవిష్యత్తుకు నాదీ గ్యారంటీ. యువత టీడీపీ–జనసేన జెండా పట్టుకుని ప్రజల్లో చైతన్యం తేవాలి. రాయలసీమకు నీళ్లు తెచ్చి, యువతకు ఉద్యోగాలు ఇస్తేనే ఈ ప్రాంతం రతనాల సీమగా మారుందనేది నా ద్వేయం. మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే నాతో కలిసి నడవాలి. నేను అందరివాడిని..అదే నా ప్రత్యేకత.

**వైసీపీ పాలనతో అన్ని వర్గాలకు దెబ్బ**

వైసీపీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు దెబ్బతిన్నారు. నంద్యాల జిల్లాలో రెడ్లకు ఏమైనా న్యాయం జరిగిందా? బీసీలకు 5 ఏళ్లలో రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తానన్నాడు చేశాడా? సబ్ ప్లాన్ ఏమైంది.? ఒక్కరికైనా కార్పోరేషన్ రుణం ఇచ్చారా? బీసీ రిజర్వేషన్లు తగ్గించి 16,500 మందికి స్థానిక సంస్థల్లో పదవులు దూరం చేశారు. 30 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. రేపల్లెలో అమర్నాద్ నాథ్ గౌడ్ అనే విద్యార్థిని పెట్రోల్ పోసి తగులపెట్టారు, ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను హత్య చేశారు. నిందితులపై చర్యలు లేవు. దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును ఊరేగిస్తారా? నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా ఉన్నాయి. రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేదు. టీడీపీ హయాంలో దళితులకు భూములు కొనిచ్చాం. 27 సంక్షేమ పథకాలు అమలు చేశాం. 27 ఏళ్ల క్రితమే ఎస్సీ వర్గీకరణ చేసి మాల, మాదిగలకు న్యాయం చేసిన పార్టీ టీడీపీ. కేంద్రం కూడా ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు చర్యలు తీసుకుంటోంది.

**సొంత చెల్లికి ఆస్తివ్వని జగన్..మాపై ఆరోపణలా.?**

జగన్, షర్మిల గొడవ పడి మాపై విమర్శలు చేస్తున్నారు. జగనన్న వదిలిన బాణం ఇప్పుడు ఎక్కడ తిరుగుతోంది? తోడబుట్టిన చెల్లికి ఆస్తి ఇవ్వకుండా గొడవలు పెట్టుకుని మాపై ఆరోపణలు చేస్తున్నారు. సొంత బాబాయి వివేకాను హత్య చేసి అనేక డ్రామాలు ఆడారు. వివేకా కుమార్తె, సీబీఐ అధికారులపైనా కేసులు పెట్టారు. వైయస్ మరణంపై ఆరోపణలు చేసిన రిలయన్స్ కంపెనీ మనిషికే ఎంపీ ఇచ్చారు.

**దోపిడిదారులుగా వైసీపీ ఎమ్మెల్యేలు**

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్ రెడ్డి అవినీతిలో బిజీ బిజీ ఉన్నాడు. అన్నం తినడం మానేసి ఇసుక, ఎర్రమట్టి, రేషన్ బియ్యం తింటున్నాడు. ఆయన్ను మార్చే ధైర్యం జగన్ కి లేదు. నంద్యాల ఎమ్మెల్యే సండే మాత్రమే అందుబాటులో ఉంటాడు. ఆయన నేషనల్ హైవేను అష్టవంకర్లు తిప్పి తన భూములకు రేట్లు పెంచుకున్నారు. ప్రాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కలెక్షన్ కింగ్. కర్నూలు గ్రావెల్ పీల్డ్ గా (కేజీఎఫ్)గా మార్చారు. 500 ఎకరాల జగన్నాద గట్టు భూముల్ని కొట్టేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి కన్నుపడ్డ వెంచర్లను కబ్జా చేస్తున్నారు. బనగానపల్లెలో ఎమ్మెల్యే రామిరెడ్డి బ్రహ్మం గారు కాల జ్ఞానం రాసిన రవ్వల కొండను సైతం మింగేశారు. నందికొట్కూరులో ఎమ్మెల్యే దళితుడు కాబట్టి సీటివ్వరంట..మిగతా ఆరుగురు కథేంటి? వాళ్లు ప్రజల సొమ్మును దోచుకోలేదా? బుగ్గన పిట్టకథల మంత్రి..సినిమాల్లో నాగభూషణం మాదిరి కమ్మగా మాట్లాడి చేయాల్సిన అవినీతి అంతా చేస్తాడు.

**టీడీపీ అధికారంలోకి వచ్చాక జిల్లాకు మహర్దశ**

ఓర్వకల్లులో మండలంలో మల్లిఖార్జున రిజర్వాయర్, తెలుగునాడు ఫీడర్ ఛానల్ పూర్తి చేస్తాం. డోన్ పత్తికొండ చెరువులకు నీళ్లు నింపే ప్రాజెక్టు పూర్తి చేస్తాం. వేధవతి పూర్తి చేస్తాం. సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కి ఈ ప్రభుత్వం కనీసం కరెంట్ బిల్లులు కట్టడం లేదు. దీన్ని చక్కదిద్దుతాం. మిద్తూరు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. నందికొట్కూరుకు పరిశ్రమలు తెస్తాం. బనగానపల్లిలో పెద్దబొబ్బర్ల ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తాం. కుందూనదిపై చెక్ డ్యాంలు నిర్మిస్తాం. నాపరాయి పరిశ్రమలను ఆదుకుంటాం. బనగానపల్లె కోవెలకుంట బైపాస్ రోడ్డు వేస్తాం. ఉమ్మడి కర్నూలు ఇండస్ట్రియల్ హబ్ గా మార్చుతాం. హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తాం. హంద్రీనీవా, గాలేరు నగరి పూర్తి చేస్తాం. తుంగభద్ర, హెచ్ఎల్సీ, ఎల్.ఎల్.సీ కాలువలు ఆధునీకరణ చేస్తాం. గండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఆర్టీఎస్ కుడికాలువ పూర్తి చేసి వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి నీరిస్తాం. 90 శాతం సబ్సీడీతో డ్రిఫ్ ఇరిగేషన్ ఇస్తాం. అంగన్వాడీలకు జీతాలు పెంచమంటే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరిస్తారా? టీడీపీ అధికారంలోకి రాగానే అంగన్వాడీలకు న్యాయం చేస్తాం' అని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

rajadhanivartalu.com
9440662699

BUY SELL AMARAVATI LPS PLOTS
9440662699












# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699




## మళ్లీ బిజీ అవుతున్న - నిత్యామీనన్!

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్ కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్









Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237;
Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan